www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 12, ఏప్రిల్ 2025

పేజీలు: 04



4 లో

# 27న వరంగల్‌లో రజతోత్సవ సభ

- విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి పిలుపు




# అన్నదాతల సంబరాలు

4 లో

- ఐకెపి సెంటర్‌లో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

## తప్పుడు ప్రచారం చేసిన రాజ్ న్యూస్ ఛానల్‌పై

# చర్యలు తీసుకోవాలి

- కొడకండ్ల, పెద్ద వంగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పాలకుర్తి నియోజకవర్గ యూత్ నాయకులు ధరావత్ రాజేష్ నాయక్ పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

4 లో



## మహిళల ఆర్థిక అభివృద్ధియే..

# ప్రభుత్వ ధ్యేయం



- దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం
- ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం
- స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు: మంత్రి, సీతక్క

మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 11:

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అన్నారు, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 12, ఏప్రిల్ 2025





# మహిళ ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభు త్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు. అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఫూలే జయంతి సందర్భంగా నివాళులు

- అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి
- ఐమాక్స్ సమీపంలో ఫూలే విగ్రహ ఏర్పాటు
- స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 11:

మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్‌పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఫూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఐమాక్స్ సమీపంలో ఫూలే విగ్రహ ఏర్పాటు

అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో ఫూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు స్థల పరిశీలనలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.



# విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించిన ఫూలే

- జయంతి సందర్భంగా కార్యదర్శి నివాళి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 11:

విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి మహాత్మా జ్యోతి బా పూలే బడుగు, బలహీన వర్గాల విద్య కు ఎంతో ప్రాధ్యానత ఇచ్చారని, ఆయన చూపిన బాట నేటికి అనుసరణీయమని మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సంక్షేమ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్ర నగర్ బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి బా పూలే దంపతుల సేవలను సైదులు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సుచించారు. మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఆయన చెప్పిన అంశాలు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. కుల వివక్షను, సమాజంలో అసమాతనలను పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే బాలిక విద్య కు ప్రాధాన్యత ఇస్తూ తన భార్య సావిత్రి బా పూలే గారికి చదువు చెప్పడంతో పాటు ఆమె ద్వారా వందలాది మంది బాలికలకు విద్యను అందించారని ఆయన గుర్తుచేశారు. బాలికల కోసం మొదట పాఠశాలలు ఏర్పాటు- చేసిన ఘనత వారిదే, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పేద వారికి విద్యను అందించడానికి విశేష కృషి చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ చదువుతో పాటు వారి ప్రతిభాపాటవాలు గుర్తించి క్రీడారంగాల్లో శిక్షణ ఇస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని సైదులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
- దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్


హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 11:

ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించలేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు.

# - మహాత్మ జ్యోతిరావ్ పూలే- చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి

### - ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాజ్యోతీ రావ్ పూలే 198వ జయంతి

నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 11 ఆత్మకూర్ (యం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం)మండలం కేంద్రంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు-ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులతో కలసి మాట్లాడుతూ
భారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించిన వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు,నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని కొనియాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే గారి మరణానంతరం జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్ పూలే గారి పోరాటాల గూర్చి తెలుసుకొని పూలేనే తన గురువుగా స్వీకరించాడని అన్నారు. సమాజం లో రుగత్మలు తొలగడానికి తమ జీవితం మొత్తందార పోసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే - చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపుతులకు భారత రత్న ఇవ్వాలని కోరడం జరిగింది.ఆ మహనీయులు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,బోడ స్వామి మాల,మామిడి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి,గట్టు శేఖర్ మాదిగ,మామిడి అనిల్ మాదిగ,ఎలాగందుల విజయ్ పద్మ శాలీ,బెజ్జరబోయిన మహేష్ ముదిరాజ్,శిగ మల్లేష్ గౌడ్,వనం మధు ఎరుకల,మహమ్మద్ శానూర్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలమాలలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు

ఎర్రుపాలెం మండలం ఈరోజు అనగా 11 ఏప్రిల్ 2025న జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి పూలు వేసి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేసి జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా గాంధీ సెంటర్ నందు గాంధీ విగ్రహాల దగ్గర ఘనంగా నిర్వహించుట జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దోమంగుల సామేలు గారు బిజెపి మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు గారు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు గారు జనసేన పార్టీ ఎరుపాలెం మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు కోటా లోకేష్ గారు పురుషోత్తం గారు వేములపల్లి శంకర్ రావు గారు సుధాకర్ గారూ సుబ్బారావు గారు కోళ్ల కంటి రంగారావు గారు షేక్ నజీర్ గారు తదితర విలేకరులు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలె విగ్రహ ఆవిష్కరణ

### ఘనంగా జరిగిన జ్యోతిరావు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 11



మండలంలోని వెరివిరాల గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జాతీయ మానవ హక్కుల మండలి స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో జ్యోతిరావు,సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహాల కమిటీ అధ్యక్షులు తలారి అశోక్ అధ్యక్షతన పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో తలారి మధువన్ మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే తన జీవితాంతం సామూహిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ శక్తులను విశ్లేషించడంలో అవిశ్రాంతగా కృషిచేసి పోరాటం చేశారని అన్నారు. శ్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశాడని అన్నారు.అంతేకాకుండా మానవ హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలోని చెడును ప్రారదోలి మంచిది ప్రేరేపించేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో ముందుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల మండలి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు నక్క గంగారాం, వీరమల్ల సందీప్, నాగరాజ్ చౌహాన్,తాళ్లపల్లి మల్లేష్, మెరుగు సందీప్ కుమార్,తండాల రాజు,జుమ్మడి జనార్ధన్, తలారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబా పూలే



### కె వి పి ఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో కిన్నెర యాకయ్య

నరసింహుల పేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి కొమ్మిరే యాకయ్య ఏప్రిల్ 11

నర్సింహులపేట మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య పాల్గొని మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు, అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా మెజారిటీ ప్రజలైన శూద్రులకు అక్షర జ్ఞానాన్ని దూరం చేసిన మనుస్మృతి పై తిరుగుబాటు చేసిన మహాయోధుడు సామాజిక విప్లవ స్ఫూర్తి శిఖరం జ్యోతిబాపూలే పూలే దంపతుల వల్లే దేశంలో మెజారిటీ ప్రజలకు విజ్ఞాన దారులు ఏర్పడ్డాయి అన్నారు
అనంతరం గునిగంటి మోహన్ మాట్లాడుతూ కేవలం బ్రాహ్మణులు మాత్రమే చదవాలి శూద్రులు చదవకూడదు చదువును వినకూడదు అనే నాటి సామాజిక విషమ షరతులను తెగ నరికిన మహానీయుడు పూలే మనువాద కబంధహస్తాల్లో నలిగిపోతున్న విద్యను సమాజంలో మనుషులందరికీ సమానంగా దక్కాలని పరితపించాడు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ జాటోత్ సురేష్ రమేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# పోషకాహారంతోనే ఆరోగ్యం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 11:



పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురా లు ఫాతిమా ఫరా తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గర్భిణీలు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు ఫాతిమా ఫరా మాట్లాడుతూ....తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి మొదలగు పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఆహారంగా అందివ్వాలని సూచించారు. పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి. రాజ్యలక్ష్మి ఎం. రాజ్యలక్ష్మి , ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది పద్మ, జ్యోతి, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 11**

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితాంతం సామూహిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ శక్తులను విశ్లేషించడంలో అవిశ్రాంతగా కృషిచేసి పోరాటం చేశారని అన్నారు. శ్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు గుండాల నరసయ్య,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, బచ్చలి లక్ష్మణ్, కిషన్ యాదవ్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, కుశాల్, హేమంత్ నాయక్, చంటి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేసిన రాజ్ న్యూస్ చానల్ పై ఛర్యాలు తీసుకోవాలి

**కొడకండ్ల, పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పాలకుర్తి నియోజకవర్గం యూత్ నాయకులు.**

**అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్లి**

**పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్**

**కొడకండ్ల నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 11**

శుక్రవారం కొడకండ్ల మండల పోలీస్ స్టేషన్ పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో రాజు న్యూస్ ఛానల్ యాజమాన్యం పై యూట్యూబ్ ఛానల్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజేష్ నాయక్, ముద్దసాని సురేష్ అన్నారు. వారు మాట్లాడుతూ... పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత గౌరవ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ, పబ్బం గడుపుకుంటున్న రాజ్ న్యూస్ ఛానల్, యజమాన్యం పై యూట్యూబ్ ఛానల్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ కఠినంగా, శిక్షించాలని ఈలాంటి , ఏ ఛానల్ ఐనా, తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేదే,లేదని, ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పుమని, హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దూదిపేట్ల యాకేష్ యాదవ్ వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేసిన రాజ్ న్యూస్ చానల్ పై ఛర్యాలు తీసుకోవాలి



### కొడకండ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినపాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్

**కొడకండ్ల నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 11**

ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ...పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత గౌరవ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ, పబ్బం గడుపుకుంటున్న రాజ్ న్యూస్ ఛానల్, యజమాన్యం పై యూట్యూబ్ ఛానల్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ కఠినంగా, శిక్షించాలని ఈలాంటి , ఏ ఛానల్ ఐనా, తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేదే,లేదని, ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పుమని, హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మండల యూత్ అధ్యక్షులు దూదిపేట్ల యాకేష్ యాదవ్ వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సంబరాలు అన్నదాతలు

## ఐ కే సి సెంటర్లో జోరుగా ధాన్యం కొనుగోలు

**పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 11**

రైతులు దాన్య సంబరాలను అన్నదాతలు సెంటర్లో జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రైతన్నలు, శుక్రవారం పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామంలో రైతు గాదరి రామయ్య ఓ వినూత్న రీతిలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, జె తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో సాగు చేసిన ధాన్యం రాశిపై రంగులతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అని పదాలను రాసి,




పక్కన త్రివర్ణపతాక శైలిలో అలంకరించి ప్రజల్లో ఆకర్షణీయంగా నిలిచారు. ఈ చర్యతో రైతు రామయ్య ప్రభుత్వ పాలనపై, ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీసుకున్న వేగవంతమైన చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. సీఎం నేతృత్వంలో రైతులకు అందుతున్న మద్దతు ధర, విధానాలు తమకు పెద్ద ఆదరణగా నిలుస్తున్నాయని, అలాగే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వినూత్న కృతజ్ఞతాభివ్యక్తి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు, ఇతర రైతులు ఈ చర్యను ప్రశంసిస్తూ, ఇదే విధంగా ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేయాలని భావిస్తున్నారు. ఇది ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్న దానికి మరొక నిదర్శనంగా నిలుస్తుంది రైతన్నలు అన్నారు.




# అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి

**తొర్రూరు నేటి ఫోకస్మ్స్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 11**

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు. శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాట యోధుడు, న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.... శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పైలా వాసుదేవరావు కీలకంగా వ్యవహరించారని, ఎర్ర జెండా తోనే ఈ దేశానికి విముక్తి లభిస్తుందని నమ్మిన వ్యక్తుల్లో ఆయన ఒకరని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు సాయిలు, వెంకటయ్య, వీరమల్లు, సరిత, లక్ష్మీ, వెంకటమ్మ, శ్రీ లక్ష్మీ, శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# 27 రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 11:**



ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించిన గులాబీ రజతోత్సవ మహాసభ జన సమీకరణ పై ఎర్రబెల్లి సమీక్షించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం లో నిధులు విడుదలైన అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. తండాలను గ్రామ పచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లు కైవసం చేసుకుంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్త చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 27 న హన్మకొండలోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు గ్రామాల నుండి ప్రజలు వేలాది గా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, తొర్రూరు ఏఎంసీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, గాంధీ నాయక్, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, నాయకులు జ్ఞానేశ్వర చారి, భాస్కర్, కృష్ణమూర్తి, విజయ శ్రీనివాస్, గంగాధర్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.